నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం,
డిసెంబరు 05
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# పోలీసుల సంక్షేమమే మా బాధ్యత

- శాంతి భద్రతల పరిరక్షణలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ కీలక పాత్ర
- గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ వెల్లడి
- స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది నూతన బ్యారక్ ప్రారంభం
- పాల్గొన్న గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్
- ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు కృషి



గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో

శాంతి భద్రతలను పరిరక్షించడంలో. పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారని గుంటూరు రేంజి ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి అన్నారు. బుధవారం గుంటూరులో నూతనంగా నిర్మించిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది బ్యారక్ భవన సముదాయాన్ని ఆయన ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , ఏ ఆర్ ఎస్ పి హనుమంతు తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. నగరం పాలెం పోలీస్ స్టేషన్ పక్కన గల ఎస్ టి ఎఫ్ కార్యాలయంపైన ఎస్టీఎఫ్ సిబ్బంది విశ్రాంతి కోసం ఈ బ్యరక్. ను నిర్మించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఐజి.ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం శాంతిభద్రతల పరిరక్షణలో తలమొనకలై శ్రమిస్తున్న ఎస్ టి ఎఫ్ సిబ్బంది కష్టాన్ని గుర్తించి వారి విశ్రాంతి కోసం ఎస్పీ సతీష్ కుమార్ నూతన బ్యారక్ ను నిర్మించడం హర్షనీయమన్నారు, ప్రజా సమస్యల పరిరక్షణ కు పాటు పడుతున్న పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఆలోచించడం గొప్ప విషయమని ఎస్పీ కి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో

మిగతా 3 లో...

# సచివాలయ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరణ...!!

- కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- మాతృ సంస్థల్లోకి కొంతమంది సిబ్బందిని పంపించే యోచన
- అందరికీ సమాన పని ఉండాలని ఆదేశం
- సిబ్బంది పనితీరును మెరుగు పరచాలి
- ఇప్పటికే సచివాలయ వ్యవస్థపై సమీక్షించిన సీఎం




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో




గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను పునర్వస్తీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొంతమంది సచివాలయ సిబ్బందిని మాతృ సంస్థలకు పంపేందుకు జాబితా సిద్ధం చేస్తోంది. సచివాలయ వ్యవస్థ పై ఇప్పటికే కొన్నిచోట్ల ఫిర్యాదులు వస్తున్నాయి.. ప్రజలకు మరింతగా మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వ శాఖలతో సచివాలయాలకు ఎంతవరకు సమన్వయ ఉంది అనే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీస్తున్నారు. పని భారాన్ని మదింపు చేసి సచివాలయ ఉద్యోగులందరికీ సమానమైన పని ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీఎం అధికారులను ఆదేశించారు . గ్రామ సచివాలయ వార్డుల్లో సరైన విధి విధానాలు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చింది. సచివాలయాలు పనిచేస్తున్న వారిలో ఏ శాఖ వార్డు సిబ్బందిని మాతృ శాఖలోకి పంపడానికి వీలుంటే పరిశీలించాలని ప్రభుత్వం భావిస్తోంది.....

మిగతా 3 లో...

# మెప్మా అక్రమాలపై ఉక్కు పాదం



మిగతా 4 లో...

గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరిక

బోగస్ గ్రూప్‌లతో డబ్బులు తిన్న సి.ఓ ల నుండి ఆర్పీల చిట్టా సిద్ధం

ఆర్పీలు వసూళ్లు చేస్తే తన దృష్టికి తీసుకురండి

# లోతట్టు ప్రజలను రక్షిత ప్రాంతాలకు పంపాలి

## హెూంమంత్రి అనితకు వివరించిన కలెక్టర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలో భారీ వర్షాలు, వరదలు వంటి విపత్తుల సమయంలో లంక గ్రామాలు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలతో

3 లో...



## దశదినకర్మలో పాల్గొన్న అంబటి



పెదకాకాని, మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని వెంకట కృష్ణా పురం గ్రామానికి చెందిన అమ్మి శెట్టి తులసినాథ్ దశదినకర్మ బుధ వారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ పాల్గొని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోసెఫ్, మండల వైస్ ఎంపీపీ కామినేని శ్రీనివాసరావు, పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అమ్మిశెట్టి శంకర్రావు, శ్రీశైలం కాపు సత్రం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ బాలిశెట్టి విజయకుమార్, తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య 3వ వర్ధంతి వేడుకలు

**- వైస్ చైర్మన్ రమేష్**



**మాచవరం, మేజర్ న్యూస్**

మాచవరం మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి వేడుకలు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఘనంగా నిర్వహించారు ముందుగా ఆర్యవైశ్యులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మొదట ఆయన ప్రస్థానం ఎమ్మెల్యేగా తర్వాత ఎంపీగా తర్వాత రాష్ట్రానికి మంత్రిగా అలాగే ముఖ్యమంత్రిగా తమిళనాడుకు గవర్నర్గా ఎన్నో పదవులు అలంకరించారన్నారు అటువంటి మహానేత ఈరోజు మన మధ్య లేకపోయినా ఆయన స్మరించుకోవడం ఎంతో విశేషం అన్నారు ఈ సందర్భంగా రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను ఆర్యవైశ్యులు కొనియాడారు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఆర్యవైశ్యులు రోశయ్య చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, మండల ఆర్యవైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.

## వికాస నూతన కార్యవర్గానికి సన్మానం



ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్ :- ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉద్యోగ సంఘం (వికాస) నూతన కార్యవర్గానికి బుధవారం సన్మాన కార్యక్రమం జరిగింది. యూనివర్సిటీలోని కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వికాస కార్యవర్గానికి శాలువాలతో సత్కరించి అభినం దనలు తెలియజేశారు. నూతనంగా వికాస కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికవటం పట్ల హర్షం వ్యక్తం చేశారు కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంక్షేమానికి సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవి సుధీర్, వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, సెక్రటరీ డి. శివరామకృష్ణ, సలహాదారులు బి. అజయ్ బాబు, ట్రెజరర్ సాంబశివ రావు, రెసిడెన్షియల్ వార్డెన్లు కిషోర్ బాబు, వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, లైబ్రరీ కంప్యూటర్ ఆపరేటర్ శారద, ల్యాబ్ టెక్నీషియన్ కెఆర్ఎస్ రామారావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎల్. సౌజన్య లైబ్రరీ సార్టర్ కె. కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రైతు సేవా కేంద్రాలను వినియోగించుకోవాలి

**- మండల వ్యవసాయాధికారిణి పి.సంధ్యారాణి**



పెదకాకాని మేజర్ న్యూస్:- రైతులు రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేస్తు న్నారని వాటిని సద్వినియోగం చేసుకోవా లని మండల వ్యవసాయాధికారిణి పి. సంధ్యారాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నంబూరు, గొల్లమూడి గ్రామా లలో మండల వ్యవసాయ అధికారుల ఆధ్వ ర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాల్లో ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులను కలసి తేమ 17% ఉన్న ధాన్యాన్ని 75 కె . బస్తాను రూ.1740లకు ప్రభుత్వం ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని తెలిపారు.తేమ 17% నుంచి ప్రతి ఒక శాతం వరకు ఒక కేజీ తూకం ధాన్యమును తరుగు క్రింద తీస్తారని అన్నారు. అలా గరిష్టంగా 22% తేమ,5 కె. వరకు తరుగు తీస్తారని తెలిపారు. గోనె సంచులు రైతులు వద్ద ఉంటే 40కె. ల బస్తాను రూ.3.39 లేబర్ చార్జీలు క్వింటాళ్లకు రూ.17.17 రైతులకు చెల్లిస్తారని తెలిపారు. రవాణా చార్జీలు రైతుల సరుకులకు మిల్లులకు ఉన్న దూరాన్ని బట్టి చెల్లిస్తారని తెలిపారు. రైతులు ఈ.. పంటనందు నమోదు చేసుకొని ఈ కే వై సీ పూర్తి అయినా రైతులు తమ ధాన్యాలను విక్రయించుటకు సమ్మతించిన రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు ఆర్.వి. శివాజీ, ఎస్.వెంకటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు టి.త్రివేణి,యం. హేమంత్, ఎన్.అఖిల, వి. విజయలక్ష్మి,రైతులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించని వారి వాటర్ కనెక్షన్ తొలగిస్తాం

**గుంటూరు నగర కమిషనర్ హెచ్చరిక**



గుంటూరు, మేజర్ న్యూస్. గుంటూరు నగరపాలక సంస్థకు సకాలంలో పన్నులు చెల్లిం చని వారి నివాసాలు, వ్యాపార సంస్థలకు కొలుత ట్యాప్ కనెక్షన్లు తొలగిస్తామని, అప్పటికీ చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ ఆదేశాల మేరకు శ్రీనివాసరావు తోట, నల్లపాడు రోడ్, ఆదర్శ నగర్, నల్లచెరువు తదితర ప్రాంతాల్లో ఆస్తి, నీటి పన్నులు చెల్లించని నివాసాలకు, కమర్షియల్ సంస్థలకు మున్సిపల్ ట్యాప్ కనెక్షన్ ని రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో ఇంజినీరింగ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పన్నుల చెల్లింపు కీలకమని, నగరంలోని పన్నుదార్లు సకాలంలో పన్ను చెల్లించి జిఎంసికి సహకరించాలన్నారు. పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యంగా ఉండే వారికి జిఎంసి నుండి అందించే మున్సిపల్ ట్యాప్ కనెక్షన్, డ్రైనేజి కనెక్షన్ తొలగించడంతో పాటు విద్యుత్ కనెక్షన్ తొలగింపు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీనివాసరావుతోట, నల్లపాడు రోడ్, కెవిపి కాలనీ, నల్ల చెరువులోని పలు నివాసాలు, కమర్షియల్ సంస్థలు ఆస్తి పన్నుబకాయిలు పెండింగ్ లో ఉండడం, పలుమార్లు బకాయిల చెల్లింపు చేయాలని తెలిపినప్పటికీ చెల్లించని కారణంగా మున్సిపల్ ట్యాప్ కనెక్షన్లు తొలగించామని, తదుపరి కూడా స్పందించకుంటే విద్యుత్ కనెక్షన్, ఆర్.ఆర్. యాక్ట్ మేరకు జప్తు కూడా చేస్తామని తెలిపారు. అలాగే నల్లకుంట ఎదురు ఉన్న తాజ్ హోటల్ కి అనధికారికంగా ఉన్న మున్సిపల్ ట్యాప్ ని కూడా తొలగించామన్నారు.

## సూక్ష్మ చిన్న మధ్యతరహా వ్యాపారాల సర్వే



**నకరికల్లు మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన నకరికల్లు మరియు చల్లగుండ్ల లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది చేత చేపట్టుచున్న సర్వేను ఎంపీడీవో జి. కాశయ్య పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కేవీ శివప్రసాద్, అబ్దుల్లా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వి.ఎస్ ప్రసాద్, షేక్ కరిముల్లా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచాలి

**జిల్లా వైద్య ఆరోగ్య వైద్యశాఖాధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి**



దుగ్గిరాల, మేజర్ న్యూస్ :దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలశాతాన్ని పెంచే విధంగా పి హెచ్ సీ వైద్యులు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశా.ఖాధికారి డాక్టర్ కె. విజయలక్ష్మి అన్నారు. దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.ను బుధవారం సందర్శించి సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఉన్నారని, సాధారణ ప్రసవాలు.అధికంగా జరిగే విధంగా కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్ సీ వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సచివాలయ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరణ..!!

(మొదటి పేజీ తరువాయి)

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైసీపీ ప్రభుత్వం పాలనా యంత్రాంగంలో కొత్తగా జొప్పించిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది.

ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేలా తీర్చిదిద్దే అంశంపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే సచివాలయాల నుంచి అందుతున్న పౌర సేవలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు.

గ్రామాల్లోనూ – ఇటు పట్టణ, నగర ప్రాంతాల్లోనూ సచివాలయాలు ప్రజలకు మరింత చేరువై, మెరుగైన సేవలు అందించాలనే దానిపైన ముఖ్యమంత్రి .. నిర్ణయించారు.

సచివాలయ వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణ ప్రధాన అజెండాగా చేర్చారు.సచివాలయాల ద్వారా.నేరుగా అనే విషయమై ముఖ్యమంత్రి అధికారులను గతంలో ప్రశ్నించారు.ఈ వ్యవస్థ ద్వారా అత్యుత్తమ ప్రజాసేవలు అందించడంతోపాటు సచివాలయ ఉద్యోగులకు కూడా ఒక క్రమబద్ధమైన ఉద్యోగ బాధ్యతలు కల్పించి ఈ వ్యవస్థను సమర్థవంతంగా ఉపయోగించుకునే అంశంపై చర్చించారు. మానవ వనరులను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు, ఉద్యోగుల అవసరాలు, సౌకర్యాలపైనా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.సచివాలయ ఉద్యోగుల్లో కొందరికి ఎక్కువ పని, మరికొందరికి తక్కువ పని ఉండటం సరికాదని.. అందరికీ సమానమైన పని బాధ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.

ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఉద్యోగులను సర్దుబాటు చేయడంతో పాటు వారికి శాఖపరమైన శిక్షణ ఇవ్వాలని సమావేశంలో చర్చించారు.

### పంచాయతీలు ఎక్కువ - సచివాలయాలు తక్కువ

ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లాలో గ్రామ పంచాయతీలు ఎక్కువగా సచివాలయాలు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

### రాష్ట్రవ్యాప్తంగా పరిశీలిస్తే..

వీరిలో గ్రామ సచివాలయాల్లో 95,533 మంది, వార్డు సచివాలయాల్లో 31,592 మంది ఉన్నారు. వీరిలో 18 నుంచి 27 సంవత్సరాల వయసున్న ఉద్యోగులు 50,284 (39.54%) మంది, 28 నుంచి 37 సంవత్సరాల వయసున్న ఉద్యోగులు 54,774 (43.07%) మంది ఉన్నారు. సచివాలయ ఉద్యోగుల్లో పీజీ, పీహెచ్ డీ, ఇంజినీరింగ్, వైద్య విద్య చదివిన వాళ్లు కూడా ఉన్నారు. పీజీ, ఆపైన చదివిన ఉద్యోగులు 14 శాతం, వృత్తి విద్యా కోర్సులు చదివిన వాళ్లు 31 శాతం ఉన్నారు. యువత అధికంగా ఉండే ఈ వ్యవస్థను ఏ విధంగా వినియోగించు కోవాలనే దానిపై ప్రభుత్వం సమాలోచన చేస్తోంది.

ఈ వ్యవస్థ పనితీరుతో పాటు పలు అంశాలపై ఇప్పటికే చర్చించారు. రానున్న రోజుల్లో మరింత కసరత్తు జరిపి ప్రభుత్వం ఈ విభాగంపై ముందడుగు వేయనుంది. సచివాలయ వ్యవస్థను సమూలంగా మార్పులు చేయాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

వైసీపీ హయాంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను పెద్ద ఎత్తున తీసుకున్నారు. వీరి సంఖ్య ఒక లక్షా 27 వేల పై దాటి ఉంది. వీరందరినీ మొదటి రెండేళ్ల పాటు ప్రొబేషన్ పీరియడ్ అని చెప్పి నెలకు 15 వేల రూపాయలు వేతనంగా ఇచ్చేవారు. ఆ తరువాత వీరికి డిపార్ట్మెంట్ టెస్టులు అని పెట్టి అందులో పాస్ అయిన వారిని పెర్మనెంట్ చేశారు.

వారికి ముప్పయి వేల రూపాయలు శాలరీ ఇచ్చారు. కానీ మిగిలిన ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వారికి పూర్తి స్థాయి పే స్కేల్ ఇవ్వలేదని జగన్ మీద ఆగ్రహం ఉండేది. ఆ విధంగా వారు వైసీపీ సృష్టించిన సచివాలయాల ద్వారా జాబ్స్ పొందినా కూడా అత్యధికులు వైసీపీకి వ్యతిరేకంగానే పనిచేశారు అన్న ప్రచారం ఉంది.ఎందుకంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ డిమాండ్లను నెరవేరుస్తుందని మిగిలిన ప్రభుత్వ ఉద్యోగస్తుల మాదిరిగానే తమకు కూడా మంచి పే స్కేల్ ప్రకటించి జీతాలు చెల్లించడమే కాకుండా ప్రమోషన్ చానెల్ ని కూడా ఓపెన్ చేసి తమ అర్హతలకు తగిన విధంగా అవకాశాలు ఇస్తుందని భావించారు.వైసీపీ దిగిపోయి కూటమి ప్రభుత్వం వచ్చింది. గత ఆరు నెలలుగా సచివాలయ ఉద్యోగుల విషయంలో స్టడీ చేస్తోంది. మరో వైపు రెండున్నర లక్షల మంది వాలంటీర్ల విషయంలో ప్రభుత్వం ఇటీవల తన నిర్ణయాన్ని చెప్పకనే చెప్పేసింది. ఇపుడు ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల విషయం మీద ఫోకస్ పెట్టింది. ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామ వార్డు సచివాలయం సేవలు చూస్తున్న అధికారులతో ఇటీవల సమావేశమై ఒక అంశాలు చర్చించారు.

ఒకరికి పని ఎక్కువగా ఉందని అదే సమయంలో మరి కొందరికి పని తక్కువగా ఉందని సీఎం చెబుతూ ఈ వ్యత్యాసం సరికాదని అధికారులకు సూచించారు.ప్రభుత్వ అవసరాలకు తగినట్లుగా అందరి సేవలనూ ఉపయోగించుకోవాలని ఆయన ఆదేశించారు.

అంతే కాదు ఉద్యోగులను అవసరమైన చోట సర్దుబాటు చేయాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది.

అందుకు అవసరం అయితే వారికి శిక్షణ కూడా ఇవ్వాలని భావిస్తున్నారు.. మొత్తం ఉద్యోగులలో అత్యధిక శాతం యువ ఉన్నారని అందువల్ల వారిని ఏ విధంగా ఉపయోగించుకోవాలి అన్న దాని మీద ప్రభుత్వం సీరియస్ గానే చర్చిస్తోంది.

గ్రామ వార్డు సచివాలయం ప్రతీ రెండు వేల మంది కోసం గతంలో జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలా ప్రతీ సచివాలయంలో పది మంది పనిచేస్తున్నారు. వీరందరికీ జిల్లా స్థాయిలో ఉన్న స్ట్రక్చర్ కి అనుగుణంగా నియమించారు.

అంటే అగ్రికల్చర్ కి ఒకరు ఇంజనెరింగ్ వర్క్స్ కి ఒకరు, వెల్ఫేర్ కి ఒకరు, ఎడ్యుకేషన్ కి ఒకరు, హెల్త్ కి ఒకరు, విమెన్ ప్రొటెక్షన్ వింగ్ అని లేడీని ఒకరిని సెక్రటరీగా నియమించారు. ఈ విధంగా చూస్తే చాలా విభాగాలకి పని లేకుండా పోయింది అని అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి. కేవలం వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సెక్రటరీస్ కే ఎక్కువ భారం పడుతోందని అంటున్నారు.

చాలా ప్రభుత్వ ఆఫీసులలో వర్క్ లోడ్ ఉంది కానీ స్టాఫ్ తక్కువగా ఉన్నారు. అలాంటి చోట సచివాలయ ఉద్యోగులను నియమించాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఆయా జాబ్స్ కి అవసరమైన శిక్షణను వారికి ఇచ్చి తీసుకుంటారని అంటున్నారు.

అంతే కాకుండా ప్రతీ రెండు వేల మందికి ఒక సచివాలయం కాకుండా దానికి బాగా తగ్గించడం ద్వారా ఒక పద్ధతిలో నిర్వహించాలని చూస్తున్నారని అంటున్నారు. అదే విధంగా సచివాలయంలో అవసరమైనంత మేరకే ఉద్యోగులను ఉంచాలని మిగిలిన వారిని వివిధ శాఖలకు బదిలీ చేయాలని చూస్తున్నారు

ఈ మొత్తం పరిణామం వల్ల సచివాలయ ఉద్యోగుల సేవలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందడమే కాకుండా వారికి చెల్లిస్తున్న వేతనానికి కూడా తగిన న్యాయం జరుగుతుందని అంటున్నారు. ఒక పోతే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తమకు పే స్కేల్ ని వీరు కోరుతున్నారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక ఇబ్బందుల వల్ల అది సాధ్యం పడకపోవచ్చు అంటున్నారు.

# పోలీసుల సంక్షేమమే మా బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్ర స్థాయి సిబ్బంది సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీని కోరారు సమయంతో సంబంధం లేకుండా జిల్లాలో ఏ మూలన ఎటువంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా, ఎటు వంటి శాంతి భద్రతల సమస్య తలెత్తినా వెంటనే అక్కడకు వెళ్లి పరిస్థితులను చక్కదిద్దడంలో ఎస్ టి ఎఫ్ బృంది కృషి. వర్ణించలేనిది ఆయన చెప్పారు. అటువంటి వారి బాగోగులు చూడడం మా భాధ్యత. అన్నారు.వారి విశ్రాంతి కోసం అనువైన విశ్రాంతి భవనాన్ని నిర్మించామన్నారు. భవిష్యత్తులో వారి సంక్షేమం కోసం మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఎస్పీ సతీష్ కుమార్ హామీ ఇచ్చారు.

ఎస్ టి ఎఫ్ సిబ్బందినీ కరచాలనంతో ఆప్యాయంగా పలకరించి, ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులు, విధుల్లో ఎదురవుతున్న అవరోధాలు, వారికి అవసరమైన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ఏవైనా వృత్తిపరమైన లేదా వ్యక్తిగతమైన సమస్యలు ఉంటే జిల్లా ఎస్పీ కి గానీ, లేదా తనను గాని సంప్రదించాలని ఐజీ ఎస్ టి ఎఫ్ సిబ్బందికి సూచించారు. ఎస్ టి ఎఫ్

ఎస్ టి ఎఫ్ బరాక్ ను నూతనంగా నిర్మించి,అందంగా తీర్చిదిద్దడంలో కృషి చేసిన అదనపు ఎస్పీ(ఏఆర్) ఏ. హనుమంతు ను అడ్మిన్ ఆర్ఐ ఉదయ్ భాస్కర్ ని, వెల్ఫేర్ ఆర్ఐ శివరామకృష్ణ ను ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

ఎస్ టి ఎఫ్.సిబ్బంది బరాక్ లో విశ్రాంతి తీసుకోవడానికి అనువైన అధునాతన బెడ్డింగ్ తో.కూడిన మంచాలు, వినోదం కోసం టీవీ,, విజ్ఞానం కొరకు పుస్తకాలు, ప్రథమ చికిత్స కిట్లు, సామాను భద్రపరచు కోవడానికి వ్యక్తిగత లాకర్లు కలిగిన బీరువాలు, నూతన మరుగు దొడ్లు మొదలగు సౌకర్యా లు కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఐజీ , ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు జీవి రమణ మూర్తి , ఏ.హనుమంతు , డిఎస్పీలు సీతారామయ్య , రమేష్ , సిఐ వీరనాయక్ , ఆర్ ఐ లు శ్రీహరి రెడ్డి , ఉదయ భాస్కర్ శివరామకృష్ణ , ఎస్ టి ఎఫ్.సిబ్బంది పాల్గొన్నారు.

# లోతట్టు ప్రజలను రక్షిత ప్రాంతాలకు పంపాలి

(మొదటి పేజీ తరువాయి)

పాటు పశువులను రక్షిత ప్రాంతాల్లోకి తరలించేలా ముందస్తుగా షెల్టర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ రాష్ట్ర హెూం , విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనితకు తెలిపారు.బుధవారం రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత రాష్ట్రంలో విపత్తుల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు, నదులకు వరద ముంపు తదితర విపత్తుల సమయంలో ప్రజల రక్షణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త, సహాయక కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేసేలా రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖను బలోపేతం చేయటానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించి సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, జిల్లా విపత్తుల నిర్వహణ ప్రాజెక్టు మేనేజరు లక్ష్మీ కుమారి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ కృష్ణానదికి వరదలు వచ్చినప్పుడు జిల్లాలోని లంక గ్రామాల్లో ప్రజలు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినా , జిల్లా యంత్రాంగం హెచ్చరించినా గ్రామాల్లో పశు వులను వదిలి పునరావస కేంద్రాలకు రావటానికి ఆసక్తి చూపటం లేదన్నారు. రక్షిత ప్రాంతాల్లో షెల్టర్లను ఏర్పాటు చేసి పశువులను ముందుగా తరలిస్తే ప్రజలు పునరావస కేంద్రాలకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా గ్రామాల్లో వరద ముంపు సమయంలో ప్రమాద హెచ్చరికలు చేస్తూ నిరంతరం సైరెన్ మోగించేలా ఏర్పాట్లు చేయటం ద్వారా ప్రజలలో కొంత అవగాహన కలిగి పునరావస కేంద్రాలకు రావటం జరుగుతుందన్నారు. వరద సమయంలో సహాయ కార్యక్రమాలకు అవసరమైన లైఫ్ జాకెట్లు, రోప్స్, ఆస్కా లైట్లు, లైఫ్ బోట్లు తదితర సామగ్రి అగ్నిమాపక శాఖ కు అందించితే ప్రాథమికంగా సహాయ చర్యలు చేపట్టడానికి ఉపయోగంగా ఉంటుందన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు రాష్ట్ర కార్యాలయంకు అందించటం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న 67 రెయిన్ గేజ్ లలో 29 పనిచేయటం లేదని వాటికి మరమ్మత్తులు చేయించాలన్నారు. జిల్లాలో పడవల లభ్యత తక్కువగా ఉందని, వివిద అవసరాలకు పడవలు వినియోగించేవారికి డ్రైవర్ లైసెన్స్ లు, పడవల కొనుగోలుకు నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ హెూం మంత్రి వగలపూడి అనితకు వివరించారు.

# ప్రజల ఆస్తుల రక్షణ కూటమి లక్ష్యం అన్న చీఫ్ విప్పు జీవి

వినుకొండ మేటర్ న్యూస్ ప్రజల ఆస్తులకు రక్షణ ప్రాధాన్యంగా కూటమి ప్రభుత్వం వరస చర్యలు తీసుకుంటోందని తెలిపా రు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వైకాపా అయిదేళ్ల పాలనలో జరిగిన భూకబ్జాలు, అక్రమాలు సరిచేయడంతో పాటు ఇకపై ఎవరైనా పరాయివాళ్ల భూములపై కన్నేయాలంటేనే భయపడేలా సమగ్ర భూకబ్జాల నియంత్రణ చట్టం కూడా తీసుకుని రావడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో భూహక్కుల సమస్యల్లేని రెవెన్యూ నిర్వహణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. బుధవారం ఈ మేరకు వినుకొండ తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైకాపా భూ ఆక్రమణలు, రెవిన్యూ రికార్డుల్ని అస్తవ్యస్తం చేసింద ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డిసెంబర్ 6 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, రెవెన్యూ అధికారులే స్వయంగా గ్రామాలకు వస్తున్నారని, ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలని, వచ్చిన ఫిర్యాదులపై 45 రోజుల నిర్దుష్ట కాలవ్యవధిలో మీ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. వైసీపీ పాలనలో అడ్డుఅదుపు లేకుండా సాగిన భూ దందాలపై వేలకు వేలు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రికార్డుల ట్యాంపరింగ్, ఆన్‌లైన్‌లో వివరాల మార్పు, దొంగపత్రాలు సృష్టించి హక్కుదారుల్ని రోడ్డున పడేయడం, తాతల నాటి ఆస్తులూ కాజేయం వంటి ఎన్నో దారుణాలకు పాల్పడ్డారన్నారు. వాటిని సక్రమం చేసుకునేందుకు తెచ్చిన దుర్మార్గపు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను సీఎం చంద్రబాబు రద్దు చేశారన్నారు. దాంతోబాటు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల రక్షణ కోసం దేశంలోనే మొదటిసారి సమగ్ర భూకబ్జాల నియంత్రణ చట్టం తీసుకువచ్చారని తెలిపారు.




తెదేపా సభ్యత్వ నమోదులో వినుకొండ చరిత్ర సృష్టిస్తోందని రాష్ట్రంలో 4వ స్థానంలో నిలవడం గర్వంగా ఉందన్నారు. ఈ రోజు సాయంత్రానికి సభ్యత్వాలు 84వేలు దాటుతున్నాయన్నారు. ఈ సందర్భంగానే పారా లక్ష్మయ్యకు రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. పారా లక్ష్మయ్యను ఘనంగా సన్మానించారు. వినుకొండ సహా పల్నాడు జిల్లాలో పశు సంపద ఎక్కువని, గేదెలు, గొర్రెలు, మేకలు, ఇతర పశు సంపద ఇక్కడ ఉందన్నారు. దానిపై పారా లక్ష్మయ్యకు అపారమైన అనుభవం ఉందని, వారి అనుభవంతో పశు సంవర్ధక శాఖలో గొప్ప మార్పులు తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పశు సంపద పెరిగితే రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మేలు జరుగుతుందన్నారు. ఆ దిశగా చీఫ్ విప్‌గా తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఆయనకు ఉంటాయన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, లగడపాటి వెంకట్రావు, పీవీ సురేష్‌బాబు, పెమ్మసాని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రోశయ్య చెరగని ముద్ర : చీఫ్ విప్ జీవీ



రోశయ్య వర్ధంతి సందర్భంగా చీఫ్ విప్ జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన నివాళులు

**వినుకొండ మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనే చెరగని ముద్ర వేసిన అరుదైన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య అని కొనియాడారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. సౌమ్యుడు, సహన శీలిగానే రాజకీయాల్లో తనదైన శైలిని ప్రదర్శించేవారని తెలిపారు. కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి సందర్భంగా వినుకొండలో జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన స్థానిక నరసరావు పేట రోడ్డులోని సాయిబాబా గుడి వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ రోశయ్య తనవిలక్షణ శైలితో అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారని, ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, తర్వాత తమిళనాడు గవర్నర్‌గానూ సేవలు అందించారని కొనియాడారు. మంత్రిగా, సీఎంగా, గవర్నర్‌గా కొణిజేటి రోశయ్య ఎనలేని సేవలు చేశారని స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లా లని కోరుకుంటున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ రోశయ్య అపార అనుభవశాలి అన్నారు. ఈ రాష్ట్రంలో రోశయ్యకు తర్వాత ఆ స్థాయి అనుభవం ఉన్నవ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా దాదాపు 40 ఏళ్లకుపైగా ఆయన ప్రాతినిధ్యం వహించారన్నారు. ఈ కార్యక్రమములో టిడిపి నాయకులు గురునాథం,పీ.వీ.సురేష్ బాబు, పట్టణ టిడిపి అధ్యక్షుడు పటాన్ ఆయుబ్ ఖాన్, మేడా రమేష్ బీజేపీ నాయకులు, మోటమర్రి నరసింహారావు, గోరంట్ల హనుమంతరావు, పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రతి ధర గరిష్టంగా రూ.7521 కొనుగోలు



**మాచవరం, మేజర్ న్యూస్**

మాచవరం మండలంలోని చెన్నాయపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని కే.రామమ్మ పంటలను పరిశీలించి, వివిధ పంటలలో యాజమాన్యాన్ని రైతులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ "ప్రత్తి పండించిన రైతులు సీసీఐ లో అమ్ముకోవాలంటే రైతు సేవా కేంద్రంలో ముందుగా నమోదు చేయించి, తేమ శాతం ఆధారంగా పత్తి కొనుగోలు చేయడం. క్వింట ప్రత్తి ధర గరిష్టంగా 7521 రూపాయల చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుంది. అలాగే వరి పంట వేసిన రైతులు కూడా మీ యెక్క రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించు కోవాల్సిం దిగా తెలియజేసి,75 కేజీల వరి బాస్త గ్రేడ్ -1740 , కామన్ వెరైటి 1720గా ప్రభుత్వం నిర్ణయించింది ప్రభుత్వం కొను గోలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఈఓ, పీఆర్డ్ డి. వెంగళరావు, పంచాయతీ సెక్రటరీలు రామ కోటేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారి సి హెచ్. వంశీ, గ్రామ రైతులు నాయకులు పాల్గొనడం జరిగింది.

# విద్యావ్యవస్థకే అతి పెద్ద పండగ తల్లితండ్రుల ఉపాధ్యాయుల మెగా సమావేశం

నూజెండ్ల మేజర్ న్యూస్:- ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఈ నెల 7 న పాఠశాల విద్యావ్యవస్థకే అతి పెద్ద పండగ మెగా తల్లితండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని ( మెగా పిటిఎం) నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రతి విద్యార్థి తల్లితండ్రులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, దాతలు, పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరవుతారు. కార్యక్రమంలో విద్యార్థి యొక్క విద్యా ప్రగతి, క్రీడా ప్రగతి మరియు వ్యక్తిగత ఆరోగ్య అంశాలతో కూడిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్ట్ పంపిణీ చేసి,



విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ తదితర విషయాలను తల్లితండ్రుల తో ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా చర్చిస్తారు. ఇంకా ఈ సమావేశంలో పాఠశాల పటిష్టత , విద్యార్థి వికాసం, సమస్యల పరిష్కారానికి సలహాలు తీసుకోవడం జరుగుతుంది, పూర్వ విద్యార్థులను ఆహ్వానించి , వారి విజయ గాథలను విద్యార్థులకు వినిపిస్తారు, ఆ తర్వాత విద్యార్థి తల్లులకు ముగ్గుల పోటీ, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ నిర్వహించి, బహుమతులు అందిస్తారు, ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు మొదలై, మధ్యాహ్నం ఒంటిగంటకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంతో (సామూహిక లంచ్) తో ముగియనున్నది. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఆవరణ సుందరీకరణ చేయాలని, ప్రతి విద్యార్థి యొక్క తల్లితండ్రులను తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాలని, ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను , అధికారులను, దాతలను, పూర్వ విద్యార్థులను తప్పకుండా ఆహ్వానించి రాజకీయాలకి అతీతంగా ఆహ్లాదకర వాతావరణంలో ఒక పండగ లాగా ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర కోరారు.


# మెప్మా అక్రమాలపై ఉక్కు పాదం

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూత అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళలకు ఉపాధి కల్పించడమే మా లక్ష్యమని, మహిళా సంఘాల నిధుల విషయంలో ఇటీవల చాలా అక్రమాలు వెలుగు చూస్తున్నా యని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మెప్మా అధికారుల అక్రమాల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత 5 సంవత్సరాల్లో భారీగా అక్రమాలు జరిగాయని గుర్తిస్తున్నామని, ఇందులో ఎవరెవరి పాత్ర ఉన్నదో గుర్తిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.పలు డివిజన్ లలో 100 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని చెప్తున్న సిఓ లు 20 మాత్రమే పేర్లు చూపిస్తున్నారని ఓ ఫిర్యాదు రావటంతో, మిగిలినవి 80 గ్రూపులు బొగస్ గ్రూపులు అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్పీలతో కలిసి బోగస్ గ్రూప్ లను ఏర్పాటు చేసి లక్షలు దండుకున్న వీరిని గుర్తించి శిక్షించబోతున్నాం అని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న మహిళలను గ్రూప్ లుగా ఏర్పాటు చేసి అధిక మొత్తంలో రుణాలు ఇచ్చే బ్యాంక్లలో రుణాలు తీసుకున్న విషయాన్ని కూడా గుర్తిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ అక్రమాల అన్నిటి పై ఉక్కు పాదం మోపుతున్నామని, నియోజకవర్గ పరిధిలో ఇలాంటివి ఎక్కడ కనిపించకూడదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఆర్పిలు డబ్బులు డిమాండ్ చేస్తే డ్వాక్రా మహిళలు తనను నేరుగా సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు.

# కొణిజేటి రోశయ్యకి నివాళులర్పించిన ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ



గుంటూరు, మేజర్ న్యూస్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, కర్ణాటక , తమిళనాడు మాజీ గవర్నర్ కి.శే కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ 35 డివిజన్ కార్పొరేటర్ ఈరంటీ వరప్రసాద్ బాబు ఆధ్వర్యంలో బుధవారం పట్టాభిపురంలో కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రోశయ్య చేసిన సేవలను ఆయన కొనియాడారు.

## రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాలల్లో

# పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

## - డిసెంబరు 07న పేరెంట్స్-టీచర్స్ మీటింగ్

**వినుకొండ మేజర్ న్యూస్**



డిసెంబరు 07 న జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలకు అతీతంగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (పీటీఎం)నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నిర్వహించే కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, దాతలను ఆహ్వానించాలన్నారు. పీటీఎం సందర్భంగా ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణం కనిపించాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా సమావేశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కేవలం ఆహ్వానితులుగా మాత్రమే హాజరు అవుతారన్నారు. పాఠశాల ఆవరణంలో ప్రజాప్రతినిధుల బ్యానర్లు, ఎటువంటి రాజకీయ ప్రసంగాలకు తావు లేదనే విషయం ప్రజా ప్రతినిధులకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ప్రతి విద్యార్థికి ప్రోగ్రెస్ కార్డులు అందించాలని, వారి తల్లిదండ్రులకు తప్పనిసరిగా పిల్లల ప్రోగ్రెస్ గురించి వివరించాలన్నారు. తల్లిదండ్రుల అభిప్రాయాలు, సలహాలు నమోదు చేయాలన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కొణిజేటి 3వ వర్ధంతి

**గుంటూరు, మేజర్ న్యూస్**



గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలోని పట్టాభిపురం మెయిన్ రోడ్‌లో 35వ డివిజన్ కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ ఆధ్వర్యంలో లిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు మరియు తమిళనాడు మాజీ గవర్నర్ అజాత శత్రువు క్రీ:శే: కొణిజెటి రోశయ్య 3వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా ఈ సందర్భంగా పలువురు నేతలు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతల మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రోశయ్య చేసిన సేవలను ఆయన ఆచరించిన సిద్ధాంతాలు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదం చేశాను చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జోనల్ -5 ఇంచార్జ్ కోవెలముడి రవీంద్ర (నాని),, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ,, వలివేటి కృష్ణ తల్లం శేఖర్, కొనకల్ల సత్యం, దేసు సత్యనారాయణ అరవపల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య మిత్రులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం.. రైతుకు వరం

## ఆరోగ్యకరమైన పంట పకృతి వ్యవసాయం తోనే సాధ్యం

## పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి

## కెనడాకు చెందిన పీహెచ్డీ విద్యార్థినితో నార్నెపాడులో పర్యటన



ముప్పాళ మేజర్ న్యూస్ : ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన, ఆరోగ్యకరమైన పంట పండించు కోవచ్చని ఆ ప్రాజెక్ట్ పల్నాడు జిల్లా మేనేజర్ అమల కుమారి అన్నారు. మండలం నార్నేపాడు యూనిట్ కి కెనడా పీహెచ్డీ విద్యార్థిని జోహన్న విల్కిన్స్ తో కలిసి మండల పరిధిలోని నాన్న పాడు గ్రామంలో ప్రకృతి ఆధారిత పంటలను వారు పరిశీలిం చారు. వారితోపాటు రైతు సాధికార సంస్థ నుంచి సౌమ్య, జిల్లా యాంకర్ రామచంద్రం లు ఉన్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో నార్నేపడు గ్రామంలో మెంటారు రజిని వరి ప్రకృతి వ్యవసాయం పంటని పరిశీలించారు. రజిని వరి పంట లో 33 పిలకలు ఉన్నాయి, దుబ్బులు బాగా మట్టిని పట్టుకొని ఉంది అని తెలియజేసారు. అనంతరం పక్కనే ఉన్నా ఎటిఎం నిరంతరం ఆదాయం వచ్చే మోడల్ పరిశీలించారు. అనంతరం ఫార్మర్ సైంటిస్టు ఉమా ఏ గ్రేడ్ మోడల్ వరి పంట పరిశీలించారు. వరి పంట వెడల్పు గట్టుపై ఆకుకూరలు కూరగాయలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం వచ్చిందని తెలియజేశారు. ప్రస్తుతం వరి పంటలో 30 నుంచి 35 వరకు పిలకలు ఉన్నాయని తెలియజేశారు. ఎటువంటి చీడపిడలు లేకుండా పంట ఎంతో ఆరోగ్యకరంగా ఉందని తెలియజేశారు. అనంతరం కొర్రపాటి సౌజన్య ప్రకృతి వ్యవసాయ మిరప పంట పరిశీలించడం జరిగింది. మిరప పంటలు అంతర పంటలుగా ముల్లంగి, ఉల్లి, కొత్తిమీర, బంతి, మొదలు అంతర పంటలు వేసుకోవటం ద్వారా మంచి ఆదాయం మరియు నాణ్యమైన మిరప పంట పండించుకోవచ్చు అని ఎటువంటి చీడపిడల ఆశించమని తెలియజేశారు.వరి పంట పక్కన వెడల్పు పెట్టుకొని అన్ని రకాల ఆకుకూరలు కూరగాయలు వేసుకోవడం ద్వారా రైతులందరూ కూడా అదనపు ఆదాయం పొందవచ్చు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఏ నందకుమార్, మాస్టర్ ట్రైనర్ మధుబాబు, మెంటార్ రజిని, ఇంచార్జ్ పూజ, మొదలకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరానికి పఠాన్ యూసుఫ్ లక్ష వెయ్యి నూట పదహార్లు వితరణ

చిలకలూరిపేట,మేజర్ న్యూస్.

చిలకలూరిపేట మండలం కావూరులో నిర్మాణమవుతున్న షిర్డీ సాయి బాబా మందిరానికి బుధవారం స్థానిక పఠాన్ జ్యుయలరిఅధినేత పఠాన్ యూసూఫ్ పఠాన్ చిన సత్తార్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున లక్ష వెయ్యి నూట పదహార్లు రూపాయలు వితరణ చేసారు. బుదవారం ఆయన గృహం వద్ద జరిగిన కార్యక్ర మంలో మందిర నిర్మాణ నిర్ఞహకులకు అందజేశారు. ఈ సందర్భంగా యూసుఫ్ మాట్లాడుతూ తనకు మాతృ సమాను లైన డియన్నార్ డిగ్రీ కాలేజ్ రిటెయిడ్ గ్రంథ పాలకురాలు స్వర్గీయ గింజుపల్లి సుశీలమ్మ జ్ఞాపకార్థం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర నిర్మాణ కమిటీ సభ్యులతో పాటు రావిపాటి నగరాజ కుమారి, సీపీఐ నాయకులు ఆరాద్యుల రామకృష్ణ తదితరులున్నారు.



# టిడిపి సభ్యత్వం తీసుకోండి భరోసా పొందండి

## - ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : సభ్యత్వం తీసుకోండి.. టిడిపి కార్యకర్తను అని ఘనంగా చాటండి అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని 4వ వార్డులో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి ఒక్కరూ రూ.100తో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోండి. 5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుంది. దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర మన తెలుగుదేశం పార్టీది అని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యువ నాయకులు మన్నెం శివనాగ మల్లేశ్వరావు, వివిధ హెూదాల్లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టరుకు వినతి



గుంటూరు, మేజర్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు ,జిల్లా అధ్యక్షులు చాంద్ బాష అధ్యక్షతన బుధవారం.గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మిని కలిసి కలిశారు. ఉద్యోగులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని ,35 సంవత్సరాల ప్రభుత్వ సర్వీసు చేసి కనీసం ఇంటి నిర్మాణం కూడా నోచుకోని పరిస్థితి లో ఉద్యో గులు ఉన్నారని వారు కలెక్టర్ కి వివరించారు.గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరారు.

ప్రభుత్వం కరువు భత్యం బకాయిలు కూడా చెల్లించడం లేదని పి ఆర్ సి కూడా ప్రకటన చేయలేదని కనీసం నగదు రహిత వైద్య చికిత్స ను ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు అందించాలని కోరారు. నెట్వర్క్ హాస్పిటల్స్ వైద్యం అందించటం.లేదని కలెక్టర్ యస్.నాగలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. నెట్వర్క్ హాస్పిటల్ యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేసి నగదు రహిత వైద్య చికిత్స అందేవిధంగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ నాగలక్ష్మి స్పందిస్తూ తప్పనిసరిగా తన పరిధిలో ఉన్నంతవరకు పూర్తి సహాయ సహకారం అందిస్తామని తెలిపారు. అలాగే నెట్వర్క్ హాస్పిటల్ యాజమాన్యంతో ఒక సమావేశం కూడా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. సంఘ నాయకులు కలెక్టర్కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు యస్. చాంద్ బాషా జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ కరీముల్లా శాఖరి జిల్లా కోశాధికారి పోతురాజు, ఉపాధ్యక్షులు విజయబాబు, నగర శాఖ అధ్యక్షులు వై నాగేశ్వరరావు కార్యదర్శి సాంబశివారెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ లెక్చరర్ సంఘం నాయకులు నాగూర్వలి రవి, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంఘం డైరీ తరుపున మానకొండూరు పాలెంలో మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం



**చిలకలూరిపేట రూరల్ మేజర్ న్యూస్.**

చిలకలూరిపేట మండలంలోని మానుకొండ వారి పాలెం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం నందు పాలు పోసే పాల ఉత్పత్తిదారుడు కాసు పేరి రెడ్డి అక్టోబర్ నెలలో మరణించాడు. బుధవారం సంఘం డైరీ తరుపున నరసరావుపేట సిల్లింగ్ సెంటర్ మేనేజర్ నరేష్ బాబు చనిపోయిన ఉత్పత్తిదారుని కుమారునికి 50 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు అధ్యక్షులు కే వీరారెడ్డి, సంగం డైరీ డైరెక్టర్ పావులూరి శ్రీనివాసరావు, పాల కేంద్రం అధ్యక్షులు కాసు సర్సారెడ్డి, వాటర్ వర్క్స్ అధ్యక్షులు ఎన్ పోలి రెడ్డి ,కేంద్రం సెక్రెటరీ టెస్టర్ శివారెడ్డి వీరారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## సభ్యత్వ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న కన్నా

### సభ్యత్వ నమోదుతో కార్యకర్తల కుటుంబ సభ్యులకు భీమా ధీమా కల్పిస్తున్న తెలుగుదేశం పార్టీ



రాజుపాలెం మేజర్ న్యూస్: రాజుపాలెం గ్రామం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ, వంద రూపాయల సభ్యత్వంతో 5 లక్షల బీమా సౌకర్యాన్ని మన పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కల్పించారని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా సభ్యత్వం తీసుకొని మన పార్టీని సగర్వంగా దేశంలోనే అత్యధిక కార్యకర్తలు ఉన్న పార్టీగా నిలుపుదాం. పార్టీ పట్ల ఆదరాభిమానా లతో సభ్యత్వం తీసుకు నేందుకు ముందుకొచ్చే వారిని ప్రోత్సహిద్దాం. సభ్యత్వ నమోదులో సత్తెనపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుదాం అని తెలిపారు,ఈ కార్యక్రమం లో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, అంచుల నరసింహారావు, పూజల వెంకట కోటయ్య, అంకాల ప్రభుదాసు, పగడాల శీను, పెద్దింటి శీను, లంక వీరయ్య వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఈ నెల 6 నుంచి 28 వరకు

## రెవిన్యూ గ్రామ సభలు

మాచవరం, మేజర్ న్యూస్ మాచవరం మండలంలో ఈనెల ఆరో తేదీ నుండి 28 వరకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వ హిస్తున్నట్లు తాసిల్దార్ క్షమా రాణి తెలిపారు. ఈ సంద ర్భంగా తాసిల్దార్ క్షమా రాణి మాట్లా డుతూ మాచవరం మండలంలో ఈనెల 6 తేదీ నుంచి28 వ తేదీ వరకు రెవిన్యూ గ్రామసభలు నిర్వహిస్తు న్నట్లు బుధవారం తెలిపారు. 6 న రుక్మిణి పురం 10న పిల్లట్ల, కొత్త గణేషన్ పాడు, 12న మల్లవోలు, 17న పిన్నెల్లి, 19న కొత్తపాలెం, తురకపాలెం, 21న మొర్జంపాడు, 24న వేమవరం, 27న చెన్నాయపాలెం, 28న మాచవరం, గంగిరెడ్డిపాలెం గ్రామ సచివాలయాల్లో జరుగుతాయన్నారు, రైతులు తమ సమస్యలపై అర్జీలు అందజేయవచ్చునని అన్నారు.



### ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను

## లబ్ధిదారులకు అందజేసిన నెల్లూరు సదాశివరావు

**చిలకలూరిపేట మేజర్ న్యూస్**

చిలకలూరిపేట నియోజకవర్గంలో ఆరోగ్య సంబంధిత సమస్యలతో ఆపరేషన్ల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన ఎల్ ఓ సిచెక్కులను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరు సదాశివరావు,పార్టీ నేతలు లబ్ధిదారులకు ప్రత్తిపాటి పుల్లారావు క్యాంపు కార్యాలయంలో బుధవారం అందించటం జరిగింది.పట్టణంలోని 20వ వార్డుకు చెందిన షేక్ హమీద కు 2,50,000,మరియు చిలకలూరిపేట మండలం దండమూడి



గ్రామానికి చెందిన తెలగతోటి రాజేష్ కు 1,25,000 చెక్కులను నేతలు అందించటం జరిగింది.

చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకి తమ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, అజహరుద్దీన్,మద్దుమాల రవి, జవ్వాజి మదన్ మోహన్, మటన్ సుభాని, బాజీ భాషా, శరత్, ఉమా మహేశ్వర రావు, పోపురి లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పట్టణంలో ట్రాఫిక్ సమస్య మున్సిపల్ అధికారులు

### పట్టణంలో ఆక్రమణలు తొలగింపుకు శ్రీకారం చుట్టారు

**చిలకలూరిపేట మేజర్ న్యూస్**





చిలకలూరిపేట మున్సిపల్ పరిధిలో ఆక్రమణలకు శ్రీకారం చుట్టారు రోజురోజుకీ ట్రాఫిక్ సమస్యలు ప్రజలు పాతాచారులు ద్విచక్ర వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు. అదేవిధంగా పట్టణంలోపెరిగిపోతున్న ఆక్రమణలతో పట్టణంలోని వాహనాలకు అంతరాయం రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీనితో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సాధించారు.పలుదఫాలుగా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఇటీవల కేబి రోడ్డు లోని ఆక్రమణ తొలగించారు. ఆ రోడ్లో రాకపోకలకు కొంతమేర ఇబ్బందులు లేకుండా పోయింది. ఇటీవల కురిసిన వర్షాలతో, ఎమ్మెల్సీ ఎన్నికల వలన వివిధ సర్వేలతో మున్సిపల్ సిబ్బందికి పని ఒత్తిడి వల్ల కొంతకాలం ఆక్రమణల తొలగింపు కార్యక్రమం ఆగిపోయింది. మరలా ఇప్పుడు ఆక్రమణ తొలగి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. బుదవారం ఎన్.ఆర్.టి సెంటర్ నుండి చౌత్రసెంటర్ వరకు ఆక్రమణలు తొలగిస్తున్నారు. రోడ్డు పక్కన షాపు యజమాని ముందువైపు స్థలంలో మరొకరికి అద్దెకు ఇస్తునారు. ఈ అద్దెధారులు ఇంకొకరికి అద్దెకి ఇవ్వటం వల్ల దుకాణాలు పోటీపడి రోడ్డు మీదకు వస్తున్నాయి. దీనితో పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా మారింది. స్థానిక ఎన్.ఆర్.టి సెంటర్ నుండి బ్యాంక్ కాలనీ రహదారి పక్కన ఆక్రమణలు కుప్పలు తిప్పలుగా వెలిశాయి, ఇదేమని అడిగే వారు లేక పోవడంతో రోడ్డు పక్కన ఇష్టానుసారంగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని అద్దె వసూలు చేస్తున్నారు. చిన్నచిన్న వ్యాపారస్తులు ఆక్రమణలను తొలగించి పేరు ఉన్న బడా నాయకులు ఆక్రమణలు మాత్రం తొలగించడం లేదని ఈ తారుతమ్యాలు విడిచి పూర్తిస్థాయిలో ఆక్రమణలను తొలగించాలని పలువురు కౌన్సిలర్లు కోరుతున్నారు. ఈ విధంగా పట్టణంలో పలుచోట్ల ఆక్రమణ గురైన కొమ్మినేని వీరశంకరరావు హాస్పిటల్ రోడ్డు,పెదనందిపాడు రోడ్డు, చీరాల రోడ్డు, గడియార స్తంభంసెంటర్, పురుషోతమపట్టణం రోడ్డు, చౌత్రసెంటర్,మెయిన్ రోడ్డుఇలా ఆక్రమణలపై అధికారులు దృష్టి సారించాలని కోరుచున్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపైలి, 10న నిరసనలను విజయవంతం చేయాలి

### 26వ తేదీ సీపీఐ శతవార్షికవేడుకలను ఘనంగా నిర్వహించాలి

### సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్





చిలకలూరిపేట మేజర్ న్యూస్. చిలకలూరిపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 9,10 తేదీలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ మారుతీ వరప్రసాద్ పిలుపు సీపీఐ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలతో పాటు 10 వతేదీని డిమాండ్స్ డే ప్రకటిస్తున్నట్లు వెల్లడిం చారు. భారత కమ్యునిస్టు పార్టీ డిసెంబర్ 26వ తేదీ వంద సంవత్సరాల్లోకి అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ శ్రేణులు శత వార్షికోత్సవాలు వాడవాడలా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. సభ్యత్వ నమోదు రెన్యువల్‌ను పూర్తి చేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదానీ గ్రూపు కంపెనీల అవినీతి, తప్పిదాలు, ఆశ్రిత పక్షపాత ధోరణిని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని, అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఒప్పందాల కోసం అదానీ నాలుగు రాష్ట్రాలలో దాదాపు రూ.2,100 కోట్లు ముడుపులు ఇచ్చినట్లు ఆరోపణలున్నాయన్నారు. ఇందులో అత్యధికభాగం రూ.1,750 కోట్లు ఆంధ్రప్రదేశ్‌లోనే గత ప్రభుత్వ హయాంలో ముడుపులుగా ముట్టజెప్పినట్లు తెలుస్తోందన్నారు. ఫలితంగా 25 సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రజలపై రూ.1.10 లక్షల కోట్ల మేర విద్యుత్ చార్జీల భారం పడుతుందని మారుతీవరప్రసాద్ తెలిపారు.. ఆంధ్రప్రదేశ్‌లో అదానీ అవినీతి కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని, గత ప్రభుత్వ హయాంలో అదానీతో చేసుకున్న అన్ని ఒప్పందాలు రద్దుచేయాలని, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదానీని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షల మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఏఐటీయసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌చార్జి షేక్ సుభాని, నాయకులు కందిమళ్ల నాగేశ్వరరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ పోర్టు వాటాల కేసులో జగన్ రెడ్డిని ప్రధాన ముద్దాయిగా చేర్చాలి

### ○ జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె డిమాండ్





**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో :** కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలల అయిందని, ఈ ఆరునెల కాలంలో పూర్తిగా రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో ఈ ప్రభుత్వం ఉందని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు చెప్పారు. బుధవారం గుంటూరులోని లాడ్జి సెంటర్ వద్ద ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పురాణాలలో యజ్ఞ యాగాదులు చేస్తుంటే రాక్షసులు వచ్చి ఏ విధంగా చెడగొట్టేవారో పురాణాలలో చదివామని, ఇప్పుడు వైసిపి నాయకులు చూస్తుంటే అలానే అనిపిస్తుంది అని ఆయన ఎద్దేవా చేశారు. ఒక పక్కన ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులను సరిచేసుకుంటూ, రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా నడిపించే విధంగా అడుగులు వేస్తుంటే, వైసీపీ నాయకులు మాత్రం కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టు సందర్శన విషయంపై మాజీ మంత్రులు.అంబటి రాంబాబు , పేర్ని నాని చేస్తున్న వ్యాఖ్యలను మానుకోవాలని హితవు పలికారు. విషయం తెలియని వారికి అవగాహన లేకపోతే చెప్పొచ్చని, తెలిసి కావాలని అబద్దాలు పలికే వాళ్ళని మనం ఏం చేయలేమని అన్నారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ మంత్రి జనసేన పార్టీ వారికి చెందిన వారేనని, వారు ఈ రేషన్ మాఫియాని అరికట్టడంలో విఫలమయ్యారని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రభుత్వం వచ్చే కేవలం ఆరు నెలల సమయం మాత్రమే అయిందని, ఈ మాఫియా ఇప్పటిది కాదని అంచలవారీగా ఈ మాఫియాని నిర్వీర్యం చేసే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని గాదే చెప్పారుదశాబ్దాలుగా పేరుకు పోయిన వ్యవస్థని తక్కువ సమయంలో కట్టడం అసాధ్యమని చెప్పారు. పౌరసరఫరాల మంత్రిగా మనోహర్ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి అను నిత్యం రేషన్ బియ్యం పై ఉక్కు పాదం మోపుతున్న విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నార న్నారు., వైసిపి నాయకులు చేసే అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అలాగే కె.వి.ఆర్ పోర్ట్ లో అరబిందో కంపెనీ కి వాటా వైసిపి ప్రభుత్వం వచ్చాక నే ఇచ్చారనే సంగతి నిజమా కాదా అని ప్రశ్నించారు. అలాగే సుమారు రు. 4000 కోట్ల విలువైన సెజ్ భూమిని కేవలం రూ.110 కోట్లకు, రూ.1100 కోట్ల విలువైన పోర్టో వాటాను కేవలం రూ.12 కోట్లకే వైసిపి నాయకులు బెదిరించి రాయించుకున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలియదా అని ప్రశ్నించారు. ఈ విషయం మీద కెవిఆర్ సుమారు పది పేజీలలో కంప్లైంట్ ఇవ్వటం జరిగిందని తెలియజేశారు. ఆ కంప్లైంట్ లో చాలా స్పష్టంగా వై వి సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి, కెవిఆర్ ని గత ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వద్దకు తీసుకెళ్లగా విక్రాంత్ రెడ్డి చెప్పినట్టు చేయాలని జగన్ చెప్పడం వైసిపి నేతలకు. తెలియదా అని గాదె ప్రశ్నించారు.

అయినప్పటికీ ప్రభుత్వం అధికారులు జగన్ రెడ్డి పేరు ఎందుకు ప్రధాన ముద్దాయిల్లో చేర్చలేదో అర్థం కావట్లేదని, గతంలో పవన్ కళ్యాణ్ కూడా సోషల్ మీడియా కేసుల విషయంపై ఇదే విషయాన్ని ప్రస్తావించారని గాదె గుర్తు చేశారు , ఇప్పటికైనా అధికారులు నిర్లిప్తను వీడి కాకినాడ పోర్టు వాటా విషయంలో జగన్ రెడ్డిని ప్రధాన నిందితులుగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇవన్నీ మానేసి వైసిపి నాయకులు బియ్యం మాఫియా వ్యవహారం పక్కదారి పెట్టే విధంగా మాట్లాడడం తగదని సూచించారు. ఈ ప్రభుత్వం రాజధాని కట్టడం, రైతులకు సకాలంలో సహాయ సహకారాలు అందించే విషయంపై, రాష్ట్రంలో రోడ్లు బాగు చేసే విషయంపై అలానే ప్రతి విభాగంలో రాష్ట్రాన్ని గాడిని పెట్టే విధంగా అహోర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. అలాగే ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన దెబ్బతిన్న రైతాంగానికి ఈ ప్రభుత్వం అండగా నిలబడు తుందని, రైతుల ఎవరు కూడా నిరాశకి గురికా వద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, జనసేన నాయకులు మధులాల్, ఎడ్ల వెంకటేశ్వరరావు, డొంకెన మురళి, గోపి శెట్టిసాయి పలువురు నేతలు పాల్గొన్నారు..

### 188 మంది సచివాలయ కార్యదర్శులకు

# షోకాజ్ నోటీసులు

## బయోమెట్రిక్‌లో హాజరుకు డుమ్మా

## గుంటూరు నగర కమిషనర్ శ్రీనివాసులు వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సచివాలయం బయోమెట్రిక్ లో హాజరు నమోదు చేయని 188 సచివాలయ కార్య దర్శులకు షోకాజ్ నోటీసులు కమిషనర్ పులి శ్రీనివాసులు జారీ చేశారు.వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు విధిగా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని, వరుసగా 13 రోజులు పాటు బయోమెట్రిక్ నమోదు చేయని కార్యదర్శులకు ప్రభుత్వం వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నఆదేశాల మేరకు గుంటూరు నగర పాలక సంస్థ పరిధి లో 188 మంది వార్డ్ సచివాలయ కార్యద ర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివా సులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయ కార్యదర్శులు విధిగా సమ యపాలన పాటిస్తూ తప్పనిసరిగా బయోమె ట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాల్సిందే నన్నారు. వరుసగా 13 రోజుల పాటు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయని కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింద న్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో బయోమెట్రిక్ హాజరు నమోదు చేయని 188 మంది కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. ఉమెన్, వీకర్ సెక్షన్ ప్రొటెక్షన్ కార్యదర్శులు 13, వెల్ఫేర్ 8, ఎడ్యుకేషన్ 35, అడ్మినిస్ట్రేషన్ 26, ఏమినిటిస్ 46, శానిటేషన్ 17, రెవెన్యూ 32, హెల్త్ 11 మంది కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేసామని తెలిపారు.

### ఉషోదయ కళానికేతన్ 18వ వార్షికోత్సవ

# వేడుకల్లో పాల్గొన్న మన్నవ

## మన్నవ మోహన్ కృష్ణకు సన్మానం




గుంటూరు, మేజర్ న్యూస్ : ఉషోదయ కళానికేతన్, కట్రపాడు వారి 18వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం. స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉషోదయ కళానికేతన్ సంస్థలో నటించిన నటీనటులకు మన్నవ మోహనకృష్ణ సత్కారం చేయటం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.... నాటక రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. నాటకాల అభివృద్ధికి ఉషోదయ కళనికేతన్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం. భారతీయ సంస్కృతికి ప్రతిరూపాలైన కలలను అంతరించిపోకుండా కాపాడుకున్న సంస్థలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలి టెక్నాలజీ తీవ్రంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత సమాజంలో కూడా నాటక రంగాలను వలన ప్రతి ఒక్కరు శ్వేద తీరుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. ఉషోదయ అలాంటి సంస్థలు చేస్తున్న కళాభివృద్ధికి ప్రభుత్వపరంగా అండగా ఉంటాం. ఇటువంటి సంస్థలు మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కూటమి ప్రభుత్వ హయాంలో కళాభివృద్ధి జరగడం తథ్యం అని మన్నవ మోహన కృష్ణ అన్నారు.

# ప్రతి వార్డుని మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**అధికారులు ప్రజలకు జవాబు దారీ తనంగా ఉండాలి.**

**4 వార్డుల్లో రూ.1.31 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.**



**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో :** గుంటూరు తూర్పు నియోజక వర్గంలో 1.31 కోట్లతో రోడ్లు డ్రైన్ నిర్మించి మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా మని గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజక వర్గం లోని గొలుసు కొండలరావు నగర్ లోరూ. 38.50 లక్షలతో 2,3 లైన్స్ లో సిసి రోడ్,1 లైన్లో సీసీ డ్రైన్ రూ.40 లక్షలతో 3,4,6 లైన్లో సీసీ రోడ్లు,రూ.53 లక్షలతో జున్ను షాద్నగర్ మెయిన్ రోడ్, రూ.9 లక్షలతో ఏ టు జెడ్ లైన్ సిసి రోడ్ నిర్మాణా నికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధిలో పరుగులు తీస్తుందని గత ఐదు సంవత్సరా లుగా ప్రధాన ఏరియా అయినటువంటి జున్ను షాద్నగర్ ప్రాంతం లో కనీసం రోడ్లు డ్రైన్లు లేనటువంటి పరిస్థితి నెలకొందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో ప్రజా సమస్యలను గుర్తించి కూటమి నాయకుల క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు నివసించే ప్రాంతంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా సీసీ రోడ్లు డ్రైన్ లు నిర్మించి వార్డులు అభివృద్ధి చేసి మోడల్ వార్డుగా మారుస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా 50-100 గజాల్లో ఇల్లు కట్టుకునే పేద బడికి బలహీన వర్గాల ప్రజలను టౌన్ ప్లానింగ్ అధికారులు ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని అధికారులు ప్రజలను ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకొస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎల్లావుల అశోక్, షాజీలా, ఉస్మాన్, జమీర్, గాలి సతీష్, అనిల్, సింగ్, సూర్య శ్రీను, ఎర్ర గురవయ్య, వంగర ఏడుకొండలు,మస్తాన్, బ్రహ్మసాని శీను, తదితర నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# కొద్ది గంటల్లోనే నీటి సమస్యకు పరిష్కారం

**గంటల వ్యవధిలో పని పూర్తి చేయించిన మాజీ సర్పంచ్.**

**నీటి సమస్య పరిష్కారంపై హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు.**




వెల్దుర్తి మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండ లం లోని మండాది గ్రామం నందు కొన్ని సంవత్స రాలుగా పరిష్కారానికి నోచుకోని త్రాగునీటి బావి మర మ్మత్తుల కార్యక్రమానికి నేటితో తెరపడింది. మండాది గ్రామం నందు త్రాగునీటి అవసరాల కోసం కొన్ని సంవత్సరాలుగా వినియోగిస్తున్న పురాతన మంచినీటి బావి శిథిలావస్థకు చేరుకోవడంతో బావిలోకి డ్రైనేజీ కాలువల ద్వారా మురుగునీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు గతంలో పలుమార్లు అనారోగ్య బారిన పడిన సందర్భాలు కూడా లేకపోలేదు. గతంలో ఈ సమస్యను గ్రామస్తులు పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా.. సరైన పరిష్కారాన్ని అందించలేదు. కొన్ని నెలల క్రితం నూతన ప్రభుత్వం ఏర్పడడంతో స్థానిక తెదేపా నాయకులు, మాజీ సర్పంచ్ గుజ్జుల పాపిరెడ్డి చొరవ తీసుకుని గ్రామంలోని సమస్యలను ఒకదాని వెనుక మరొకటి పరిష్కరిస్తూ మండాది గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుస్తున్నారని గ్రామస్తులు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గుజ్జుల పాపిరెడ్డి మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితమే గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థకు మరమ్మత్తులు చేయించామని వెల్లడించారు. త్వరలోనే నీళ్ల ట్యాంక్ నిర్మాణం గురించి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో మండాది గ్రామంలోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.